

Prasad

పది రోజుల్లో ఫలితాలు వచ్చాయి. మా కెవరికీ ఏ ప్రయిజూ రాలేదు. శర్మకి వెయ్యి రూపాయల ప్రయిజ్ తగిలింది.

ఇంతలో నాకు ట్రాన్స్ఫర్ వచ్చింది. సామాను లారీమీద పంపేసి బస్టాండుకి నడుస్తూండగా బ్రహ్మశర్మ ఎదురయ్యాడు.

"ఈసారి మీ చేతులతో కొనివ్వండి ఓ టికెట్ శర్మా"

"ట్రాన్స్ఫర్ అయిందిగా నీకు వస్తుంది ప్రయిజు - ఏజెంటుతో నేను చెబుతాను" అన్నాడు శర్మ.

"ప్రయిజు రావడానికి ఏజెంటు యిష్టమా?"

బ్రహ్మశర్మ జ్ఞానోపదేశం చేశాడు నేను విస్తుపోయాను. బస్‌లో పయనిస్తూ కూడా నేనింకా కోలుకోలేదు.

ఏనాడు బ్రహ్మశర్మకి ఏ ప్రయిజు తగల్లేదు. ఏజెంటు లాటరీ టిక్కెట్టు అమ్ముకోడానికి అలా పథకం వేశాడు. తనకివుపయోగపడినందుకు బ్రహ్మశర్మకి కమీషన్ యిస్తాడు.

ఒక్కొక్క వూరిలో అయిదారుసార్లు మాత్రమే సాగుతుంది. మళ్ళా కొత్త వూరుని. కొత్త పార్టీని చూసుకోవాలి.

ఇదా లాటరీ లాభం?.........కాదు కాదు నష్టం. ●

మధ్యాహ్నం మూడున్నర. కడుపులో కరకర. ఉదయం బాగా తొందరగా భోంచేశా మరి. ఇంటికి దగ్గర్లో హోటల్సు కూడా ఏమీ లేవు. అయినా బయట ఎండమండిపోతోంది లాభంలేదు.

# అ... అమ్మ ఆ... ఆకలి!



ఇంట్లో పొద్దుటి అన్నం ఏమన్నా మిగిలిందేమో అమ్మని అడిగితే - అన్నం ఉంటే ఫర్లేదుకాని. లేకపోతే - నాలుగు రోజులనాడు ఇలాగే అడిగితే "అయ్యో నోరు తెరిచి అడిగాడు బిడ్డ" అంటూ అప్పటికప్పుడు ఏదో చేసి పెట్టింది. కాని ఆవిడను బాధపెట్టడం తన కిష్టంలేదు కాని.... ఆకలి! అబ్బ తలుచు కొంటున్న కొద్దీ మరీ ఎక్కువై పోతోంది అసలు అన్నం మిగిలి వుందేమో చూడాలి. ఇంతకీ అమ్మెక్కడ - పక్కింటావిడతో పెరట్లో కబుర్లు.

చప్పుడు కాకుండా వంటింట్లోకి పోయి. మూతలు తెరిచి చూశాను. ఆహా. చాలా ఉంది. ఇంకేం. ఆవకాయతో లాగించవచ్చు.

"మాదాకవళం తల్లీ. పొద్దుట్నుంచి కూడు నేదమ్మా. నాలుగు మెతుకులెయి తల్లీ" వాకిటి దగ్గర ఎవడో బిచ్చగాడు.

రాజేంద్రప్రసాద్‌రెడ్డి ఎ. బి.

అన్నం చాలా ఉంది. నేను తిన్నా అతనికొంత వేయవచ్చు.

అన్నం గిన్నె మూత చేతిలోంచి జారింది "ఠంగ్".

"అబ్బ! వెధవ పిల్లి మళ్ళీ వచ్చి నట్టుందే" పెరట్లోంచి అమ్మ రంగ ప్రవేశం.

"ఏంరా, వంటింట్లో తారట్లాడుతున్నావ్? ఆకలేసిందా ఏమిటి? అన్నం పెట్టమంటావా?"

పెట్టమని సమాధానం ఇచ్చేలోగ బయటనుంచి -

"దొడ్డతల్లీ. పేగు మండిపోతున్నదమ్మా. ఓ పిడికెడు కూడు తల్లీ"

అమ్మ మొహంలో అసహ్యం. "ఛీ! దరిద్రపుగొట్టు వెధవలు. వేళాపాళాలేదు" బయటికి వెళ్ళి ఆ బిచ్చగాడిని వెళ్ళగొట్టి తలుపేసింది.

లోపలికొస్తూ బెడ్‌రూంలోకి పోతున్న నన్నుచూసి అడిగింది" అన్నం పెట్టమంటావా?"

రెండు క్షణాలు ఆలోచనా రహితంగా గడిపాక అన్నాను.

"వద్దమ్మా!" ●



నరకాసురసంహారము

"వెలిదాకన్ గొనయంబు లాగి విడిచెన్...."

చిత్రం : కె. సింహాచలం, విజయవాడ-10